

ఎదుటి వారి కష్టాలకి తల్లడిల్లి పోయే సున్నితమైన మనసు, కళ్ళెదుట జరిగే అన్యాయాల్ని చూసి ఆవేశపడినా వ్యక్తిగతంగా ఎదుర్కొ-నలేక పోతున్నాననే నిస్సహాయత- ఈ గుణాలు కలిగిన వారిని విప్లవ సాహిత్యం, విప్లవ భావాలు ఇట్టే ఆకట్టుకుంటాయి. చిరంజీవిని ముందుగా ఆకర్షించి ఆవేశపూరితుడ్ని చేసింది ఎమర్జెన్సీకి ముందు వచ్చిన విప్లవ సాహిత్యమే అనాలి. పీడిత ప్రజల బాధల్ని, వాళ్ళ దుర్భర జీవితాలని అంత బాగా చిత్రించిన ఆ రచయితల్ని కౌగలించుకుని కన్నీరు కార్చాలని కూడా అనిపించేది. విప్లవ గేయాల్ని చదివినప్పుడూ, మిత్రుని ఇంట్లో టేప్‌రికార్డర్ మీద ఆ పాటల్ని విన్నప్పుడూ అదే ఆవేశంతో వూగిపోయే వాడు చిరంజీవి. గిరిజన సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన వీరుల గాథల్ని చదివి ఎంతటి త్యాగ మూర్తులు వీరు అనుకుని వాళ్ళు పులకరించేల్ల అతనికి.

"నేను విప్లవ కారుల్లో కలిసిపోయి వుండేవాడ్ని నిన్ను పెళ్ళాడకుండా వుండి వుంటే" అని భార్యతో చాలాసార్లు అన్నాడు కూడా.

"ఇప్పుడు మాత్రం ఏం మించి పోయింది? మేమెవ్వరం మిమ్మల్ని పట్టి లాగడం లేదే వెళ్ళొద్దని. కాఫీకి ఒక అయిదు నిమిషాలు ఆలస్యమైతే అల్లల్లాడిపోయే మీరు, ఒక పావుగంట పాటు కరెంటు పోతే ప్రాణాలు పోయినట్టు విలవిల్లాడిపోయే తమరే పాపం-విప్లవ కారుల్లో చేరపోయేది" అంటూ దెప్పుతుంది ఆవిడ.

ఎక్కడ ఏ విప్లవ సాహిత్య పత్రిక ప్రారంభించినా కోరిందే తడవుగా చందా కట్టేసేవాడు. విప్లవ రచయితల సంఘాలకి శక్తిమేరకు విరాళాలు పంపేవాడు. నిమగ్నత సాధ్యపడక పోయినా తన నిబద్ధతని ఇలా




కధా నిలయం

ప్రదర్శించుకోవటం అతనికితృప్తిగా వుండేది.

ఒకసారి అంటే ఎమర్జన్సీ తొలి దినాలలో అజ్ఞాత వాసంలో వున్న ఒక విప్లవ రచయిత మద్రాసుకి రావటం, స్థానిక రాడికల్ తమిళ రచయితలు కొందరు కలిసి లైబ్రరీ హాల్లో చిన్న సమావేశం ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఆ సమావేశానికి చిరంజీవి కూడా హాజరయ్యేడు. విప్లవ రచయితకి తనని తాను పరిచయం చేసుకుని కర చాలనం చేశాడు. సమావేశం చివర ఆవేశ పూరితుడై అందరితో పాటు తనూ విప్లవ నినాదాలిచ్చాడు.

రెండేళ్ళయినా నిండక ముందే ఎమర్జెన్సీకి కాలం చెల్లిపోయింది. పేరు మారినా తీరు మారని కొత్త ప్రభుత్వానికి పురిట్లోనే సంధి కొట్టింది. పదవుల కోసం జరిగిన కొట్లాటలో ఒకరి మీదొకరు బుర దలు చల్లుకున్నారు. తమ అసలు మురికి స్వరూపాలని నడి వీధుల్లో నగ్నంగా ప్రదర్శించు కున్నారు 'ప్రజా ప్రతినిధులు,' గత్యంతరం లేని జనం ఒకసారి గద్దె దించిన అమ్మనే మళ్ళీ గద్దె కెక్కించి తమ రాజకీయ పరిజ్ఞానాన్ని మరోసారి రుజూ పర్చుకున్నారు,

ఈ సారి పేరు మార్చుకో కుండానే చాప కింది నీరులా చల్లగా ప్రవేశించింది ఎమర్జెన్సీ. కూలి కోసం పోరాడే పేద రైతుల గుండెల మీదికి పోలీసుల తుపాకీలు గురి పెట్టబడుతూనే వున్నయ్. పోలీసుల దమన నీతికీ, భూస్వామ్య వర్గ దోపిడీ విధానాలకీ వ్యతిరేకంగా రైతు కూలీ సంఘం ఆవిర్భవించింది. ఆ సందర్భంగానే ఆంధ్ర దేశంలోని ముఖ్య పట్టణాలలో ఒకటైన ఆ వూళ్ళో రైతుకూలీ సంఘం మహా సభలు పెద్ద ఎత్తున జరపడానికి నిర్ణయించారు. రెండ్రోజుల పాటు జరిగే ఆ సభల్లో తన అభిమాన రచయితలందరూ పాల్గొంటున్నారు. ఆ రెండు రోజులూ జన నాట్య మండలి వారి సాంస్కృతిక కార్య క్రమాలు, గద్దర్ పాటలు కూడా వుంటాయని తెలుసుకున్న చిరంజీవి వుత్సాహంతో ఎగిరి గంతేశాడు. ఆఫీసులో తనకి పరిచయమున్న ఒకే ఒక సాహితీ మిత్రుణ్ణి కూడా పిలిచాడు తోడుకి.

"చూడు బ్రదర్! ఏదో సరదాకి చదువుతానే గాని నా కిలాంటి వాటి మీద నీ కున్నంత ఇంటరెస్టు లేదు. పైగా సెలవు లే దు కూ డా ను. ఇంతకీ ఎప్పుడు బయలు దేరుతున్నావు?" అడిగాడు మిత్రుడు.

"రేపే."

"ఏ రైలుకి ?"

చెప్పాడు.

"అయితే నాకో చిన్న సాయం చేసి పెట్టు. ఆ వూళ్ళో మా బాబాయి కూతురో కావిడ వుంది. పాత తమిళ సినిమా పాటలంటే చాల ఇష్టం ఆమెకి. బాల్యమంతా ఇక్కడే గడిపిందిలే. వెతికి వెతికి కొన్ని మంచి పాటలున్న కేసెట్సు సంపాదించాను. నువ్వెటూ అక్కడికి వెడుతున్నావు కాబట్టి ఆ కేసెట్సు ఆవిడకి చేర్చి పుణ్యం కట్టుకో" అర్థించాడు మిత్రుడు.

> ఉద్యమాలు పొందవచ్చు తాత్కాలిక పరాజయం,
> ఆఖరు సంగ్రామంలో అరుణారుణ మహోదయం.
>
> —శ్రీశ్రీ

సరే నన్నాడు చిరంజీవి,

"రేపు స్టేషన్‌లో నిన్ను కలుసు కుంటాను"

ఆ మర్నాటి రోజు రైలు బయలు దేరడానికో అయిదు నిమిషాలుండ నగా పరిగెత్తుకుంటూ వచ్చాడు ఆ మిత్రుడు.

"ఇదుగో బ్రదర్" అంటూ కేసెట్సు అతని కందించి, డైరీ లోంచి సర్రున ఒక పేజీ చింపి గబగబా రాసి "ఇది మా బావగారి అడ్రస్. కనుక్కోవడం పెద్ద కష్టమేంగాదు" అంటూ ఆ చీటిని మడిచి చిరంజీవి జేబులో పెట్టాడు.

రైలు కదిలింది.

చిరంజీవి ఆ వూళ్ళో రైలు దిగే సరికి సాయంత్రం ఏడు గంట లైంది. రిక్షా మాట్లాడుకుని ఓ మంచి హోటల్లో గది తీసుకున్నాడు. దారిలో అక్కడక్కడా ముఖ్యమైన సెంటర్లలో ఆ మర్నాడు జరగనున్న రైతు కూలీ సంఘం మహాసభల బేనర్లు దర్శనమిచ్చాయి. చర్చికెదురుగా వుండే మైదానంలో సభలు ఏర్పాటు చేశారు. సభల్లో పాల్గొనబోయే విప్లవ రాజకీయ నాయకులు, విప్లవ రచయితల పేర్లు ఎర్రని అక్షరాలతో బేనర్ల మీద చిత్రించారు. ఇంతకాలం రచనల ద్వారా మాత్రమే పరిచయ మైన తన అభిమాన విప్లవ రచయితలని రేపు తను కళ్ళారా చూడబోతున్నాడు. ఉత్తేజపూరిత మైన వారి వుపన్యాసాలు విన బోతున్నాడు. అంతులేని వుత్సాహంతో వురకలు వేసింది చిరంజీవి మనసు.

స్నానంచేసి, భోజనం ముగించి చర్చి మైదానం చేరుకున్నాడు. ఆంధ్ర రాష్ట్రం నలుమూలల్నించి వచ్చిన డెలిగేట్లతో చాలా సందడిగా వుంది చర్చి మైదానం. బయటి వూళ్ళనించి వచ్చిన ప్రతినిధులకి ప్రత్యేకంగా షామియానాల కింద విడిది ఏర్పాట్లు జరుగుతున్నాయి. బ్యాడ్జీలు ధరించిన స్త్రీ వాలెంటీర్లు ఎంతో వుత్సాహంతో భోజనం వగైరా ఏర్పాట్లు చూట్టంలో నిమగ్నులై వున్నారు. ఆ వుత్సాహము, కార్యదీక్ష చూస్తూవుంటే వళ్ళు గగుర్పొడిచింది చిరంజీవికి. మైదానం మధ్యలో చంద్రవాడ ప్రజాపోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల స్మృతి చిహ్నంగా విప్లవ స్తూపం నిర్మించబడింది. కాసేపు అక్కడే తచ్చాడి తిరిగి హోటల్‌కి చేరుకునే సరికి గంట రాత్రి తొమ్మిదిన్నరైంది. దగ్గర్లోనే వున్న సినిమా థియేటర్లో నైట్ షోకి వెళ్ళాడు చిరంజీవి.

పొద్దున లేచేసరికి గంట ఎనిమిదైంది. రాత్రంతా సరిగ్గా నిద్రలేక పోవటంచేత చాల నీరసంగా వున్నట్టనిపించింది. కాలకృత్యాలు తీర్చుకుని టిఫిన్ చేశాడు. మిత్రుడిచ్చిన అడ్రసు కాయితం ఒకసారి చదువుకుని జేబులో పెట్టుకున్నాడు. ఏర్ బేగులోంచి కేసెట్సు తీసుకుని బయలుదేరాడు. అడ్రసు కనుక్కోవటం పెద్ద కష్టమనిపించలేదు. కేసెట్సు అందుకున్న ఆవిడ మహదానందపడిపోయింది. వద్దంటున్నా వినకుండా బలవంతంగా కాఫీ ఇచ్చి మర్యాద చేసింది. ఆ ఇంటి నుంచి బయట పడేసరికే గంట పదిదాటింది.

చిరంజీవి మహాసభల మైదానం చేరుకునే సరికి విప్లవ పతాకావిష్కరణ జరుగుతోంది. పైజమా లాల్చీ వేసుకున్న ఒకతను పతాకావిష్కరణ కార్యక్రమాలు జరిపిస్తున్నాడు.

అతడ్ని ఎక్కడో చూసినట్టనిపించింది చిరంజీవికి.

"అతనెవరండీ? అరుణారెడ్డిగారేనా?" అడిగాడు పక్కనే నిలబడ్డ ఒక రైతు కూలీని. అతను చిరంజీవికేసి అదోరకంగా చూసి ముఖం పక్కకి తిప్పుకున్నాడు సమాధానం ఇవ్వకుండా. గుంపులోనే వేరొక పక్క నిలబడిన స్టూడెంటు దగ్గరికెళ్ళి అదే ప్రశ్న వేశాడు చిరంజీవి. ఆ స్టూడెంటు కూడా సమాధానమివ్వకుండా చిరంజీవికేసి సందేహంగా చూసి, "మీరెవరు?" అని ప్రశ్నించాడు.

"మాది మద్రాసులెండి. సభలు

జరుగుతున్నాయని తెలిసివచ్చాను వుత్సాహంకొద్దీ. విప్లవరావుగారు కూడా వుపన్యసిస్తారు కదండీ ఈ వేళ? వారిని కలుసుకోవడానికి వీలుంటుందా?''

''నాకు తెలీదు'' అనేసి అక్కడ్నించి వేగంగా కదిలేడు ఆ స్టూడెంటు.

ఇబ్బందిగా అనిపించింది చిరంజీవికి. అక్కడ సమావేశమైన వాళ్ళలో తొంభై శాతం రైతు కూలీలు. తక్కిన వాళ్ళు స్థానిక విద్యార్థులు, రాడికల్ యూత్

ప్రజా పోరాటంలో ప్రాణాలర్పించిన కామ్రేడ్లకు
లాల్ సలామ్!''

నినాదాలు మిన్ను ముట్టాయి.

పైజామా-లాల్చీ ధరించినతను ముందుకొచ్చి- ''ఇప్పుడు మన కళాకారులు కొన్ని పోరాట పాటల్ని పాడి వినిపిస్తారు. అందరూ వాళ్ళతో గొంతు కలిపి పాడవలసిందిగా కోరుతున్నాను'' అని ప్రకటించాడు.

మెరికల్లాంటి ముగ్గురు యువకులు గుంపు మధ్యలో కొచ్చి నిలబడ్డారు. ఇద్దరి చేతుల్లో తప్పెట్లున్నాయి.

> విప్లవాల యుగం మనది- విప్లవిస్తే జయం మనది
>
> —చెరబండరాజు

ఫ్రంట్ కి చెందిన వాళ్లు మాత్రమే. దాదాపు అందరూ పంచెలు, వాటి మీద ముతక చొక్కాలు, బనీనులు మాత్రమే ధరించి వున్నారు. తన వలె పాంటు, స్లాకూ వేసుకున్న వారు ఆ జనంలో చాలా అరుదుగా మాత్రమే కనిపిస్తున్నారు. అందరికీ ఎవరో ఒకరు తోడున్నారు. ఆ జనం మధ్య తను ఒంటరిగా మిగిలిపోయినట్టనిపించింది.

ఎర్ర జెండా ఆవిష్కరించబడింది.

''అమర వీరులకు
జోహార్లు!

పాటందుకున్నారు.

''ఎర జెండెర జెండెన్నీయలో
ఎర్రెర్రనిదీ జెండెన్నీయలో.
తూరుపు దిక్కున ఎన్నీయలో
మరి సూరి డొడిచిండెన్నీయలో!''

చిరంజీవి కూడా వాళ్ళతో శృతి కలిపి పాడుతున్నాడు. ఒళ్ళు గగుర్పొడిచే ఆవేశంతోనూ, వుత్తేజంతోనూ పాడుతున్నారు పాటని. మద్రాసునించి వచ్చేటప్పుడు 'స్ట్రీట్ థియేటర్' మిత్రులు కొందరు ఇటువంటి జనం పాటల్ని వీలయితే టేప్ చేసుకు రమ్మన్నారు. వాటిని

తమిళంలోకి తర్జుమా చేసి స్ట్రీట్ థియేటర్ కార్య క్రమాలప్పుడు పాడితే బావుంటుందని. కాని తనతో బాటు టేపు రికార్డర్ తెచ్చుకోవటం మర్చిపోయేడు చిరంజీవి. పాట బాణీ తనకి బాగా గుర్తుంటుంది. పాట మాత్రం రాసుకుంటే చాలు. చేతనున్న న్యూస్ పేపర్ మార్జిన్‌లో గబగబా ఆ పాట చర ణాల్ని రాసుకోసాగేడు. అప్పటికి అతణ్ని చాలా సేపట్నించి గమని స్తోన్న ఓ అయిదారు మంది చుట్టు ముట్టేశారు.

"ఎవరండీ మీరు?" అడిగాడు ఒక తను నిదానంగా.

ఉలిక్కి పడి, రాయడం ఆపి తిరిగి చూశాడు చిరంజీవి.

"ఏ జిల్లా నించి వచ్చారు?" కటు వుగా మరో ప్రశ్న మరో వేపు నించి.

"నా పేరు చిరంజీవి." మద్రాసులో ఫలానా ఆఫీసులో తను వుద్యోగం చేస్తున్నాననీ, వుత్సాహం కొద్దీ సభలు చూసి పోవటానికి వచ్చాననీ వివరించేడు.

"ఏమిటి రాసుకుంటున్నారు?" అతని చేతిలోని పేపర్‌ని విసురుగా లాగేసుకున్నా డొకతను. గజిబిజిగా తను రాసుకున్న పాటని దేని కోసమో వెతుకు తున్నట్టుగా చది వేడు.

అప్పుడర్థమైంది చిరంజీవికి- వాళ్ళు తనని అనుమానిస్తున్నా రన్న సంగతి.

"నేను సి. ఐ. డి. నని అనుమా నిస్తున్నట్టుంది మీరు. అదేమీ కాదు. నేనూ మీ లాంటి కామ్రేడ్‌ని. నా కున్న వుత్సాహం కొద్దీ, నా అభి మాన విప్లవ రచయితల్ని చూసి నట్టు కూడా వుంటుందని ఇక్కడి కొచ్చాను," నవ్వటానికి ప్రయ త్నిస్తూ అన్నాడు.

"ఎవరు చెప్పారు మీ కిక్కడ సభలు జరుగుతున్నాయని?"

పేరు చెప్పాడు చిరంజీవి.

"ఎక్కడుంటా డతను?"

ఈ ఊరివాడే అతను అన్న సంగతి తప్ప తక్కిన వివరాలేమీ తెలీవు చిరంజీవికి.

"మీ బేడ్జీ ఏది?"

"లేదు. నాకు బేడ్జీ లేదు."

"మీ కిక్కడ ఎవరైనా తెలుసా?"

"జ్వాలా ముఖిగారిని తెలుసు. మద్రాసులో వారితో ఒక మీటింగు కూడా ఏర్పాటు చేశాను. ఇక్కడ వారుంటే పిలిపించి అడగండి" అన్నాడు చిరంజీవి.

"ఆయన ఈ సభలకి రాలేదు" అన్నారెవరో గుంపులోంచి. తను చందాలు కట్టే విప్లవ పత్రికల

పేర్లన్నీ వల్లించాడు చిరంజీవి. ఐనా లాభం లేకపోయింది.

"ఎవరూ తెలీకుండా, ఏ గ్రూపుకీ చెందకుండా అంత దూరం నించి పని గట్టుకుని ఈ సభలకి వచ్చారన్న మాట! ఏమిటి మీ కింత ఇంటరెస్టు?"

ఇదేమి ప్రశ్న- అనిపించింది చిరంజీవికి. "మీరేమీ రహస్యంగా సభలు జరుపుకోవటం లేదు. సాయంత్రం జరిగే వూరేగింపులోనూ, ఆ తరువాత జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకీ ప్రజలందరూ విచ్చేయ ప్రార్థన అని పోస్టర్ల ద్వారా ప్రకటించారు కూడాను" అన్నాడు చిరంజీవి.

"సాయంత్రం జరిగేవి బహిరంగ సభలు. కాని ఇప్పుడు జరిగేవి ప్రతినిధులకి మాత్రమే" అన్నాడు అప్పుడే అక్కడికొచ్చిన ఒక వాలంటీరు. అప్పుడు స్ఫురించింది చిరంజీవికి తను చేసిన పొరపాటు. జరిగింది పొరపాటని క్షమాపణాలు చెప్పడానికి నోరు తెరవబోయేడు. దూకుడుగా ఒకతను అందరినీ తప్పించుకుని చిరంజీవి ముందుకొచ్చి నిలబడ్డాడు.

"నిన్ను సెర్చి చేయాలి. చేతులు పైకెత్తు" అన్నాడు కర్కశంగా. కాళ్ళూ చేతులూ వణక సాగినయ్ చిరంజీవికి. నిస్సహాయంగా చేతులు రెండూ పైకెత్తాడు. ముందు అతని పాంటు జేబులు రెండూ వెతికారు. జేబు రుమాలు, నలిగిన సిగరెట్టు పాకెట్టు, కొంత చిల్లర, రెండు ఐదు రూపాయల నోట్లు దొరికేయ్. చిరంజీవికి భయంతో ముచ్చెమటలు పోస్తున్నాయి. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి.

"ఆ చొక్కా జేబు కూడా వెతకండి!" గుర్తు చేశారెవరో.

చొక్కా జేబులోంచి మడిచి పెట్టిన అడ్రసు కాయితం బయట పడింది. దాన్ని విప్పి చదివేడు జేబులు వెతికిన వ్యక్తి. అతని ముఖం వెలిగింది కోపంతో, కసితో.

"మమ్మల్ని ఫూల్సుని చెయ్యాలని చూస్తున్నావా? చూడండి ఈ అడ్రస్! క్రైం బ్రాంచి ఇన్‌స్పెక్టరుది. వీడు ఖచ్చితంగా సి. ఐ. డి. సందేహం

> అరచేతిని అడ్డు పెట్టి సూర్యకాంతి నాపలేరు.
> అరెస్టులను సాగించి ప్రజాశక్తి నడ్డలేరు.
>
> —పాణిగ్రాహి

లేదు'' అని ఆ కాయితాన్ని తన పక్కనున్న వాళ్ళందరికీ చూపించాడు.

''సి.ఐ.డి. దొంగ నా కొడుకులు.. పోలీసు తొత్తులు... పాలకవర్గం పాదాలు నాకే కుక్కలు....''

''మెడ బెట్టి గెంటండి లం...కొడుకుని.''

చిరంజీవికి ఏడుపొస్తోంది.

''అది.... అది మా ఫ్రెండు మద్రాసు నుంచి కేసెట్స్ పంపించాడు నా చేత ఈ అడ్రస్‌కి. నేను సి.ఐ.డి.ని కాను..... నన్ను.... నన్ను.... నమ్మండి!'' మాటలు తడ బడుతున్నాయి.

''మర్యాదగా వెళ్ళకుండా కాకమ్మ కథలు చెబుతున్నాడు. వెయ్యండి తలా ఓ దెబ్బ.''

అంతే.... హఠాత్తుగా కురిసిన వడగళ్ళ వాన చినుకులవలె ఒకటి.... రెండు ... మూడు.... నాలుగు.... చిరంజీవి ముఖం మీద, మెడమీద, ఛాతీమీద, చెవుల మీద, ముక్కుమీద దెబ్బల వర్షం. చిరంజీవి కింద పడి పోయాడు. ముక్కులోంచి, నోట్లోంచి నెత్తురు కారుతోంది. అంతలో....

''ఏమైంది? ఏం జరిగింది?''అంటూ అక్కడికి కొచ్చాడు పైజామా లాల్చీ అతను.

''సి. ఐ. డి. తాలూకు మనిషి కామ్రేడ్! మన ప్రొసీడింగ్సన్నీ నోట్ చేసుకుంటున్నాడు'' అన్నాడు గుంపులోంచి ఒకడు.

''ఇతను సి. ఐ. డి. మనిషని మీకెలా తెలుసు?''

''జేబులో అడ్రస్ కాయితం ఉంది. ఇదిగో చూడండి.''

''అవున్సార్! ఇతణ్ని ప్రొద్దున్న ఇన్‌స్పెక్టర్ ఇంటి దగ్గరచూశాను'' అన్నాడు ఒక స్టూడెంటు డెలిగేట్.

''అయినా మీరింత క్రూరంగా ప్రవర్తించి వుండకూడదు. నెమ్మదిగా బయటికి నెట్టి వుండాల్సింది.''

''చెబితే వినలేదు కామ్రేడ్! పైగా మాతో వాదనకి దిగాడు- తను కూడా కామ్రేడ్ నంటూ—''

''కామ్రేడ్స్! ఇప్పుడు గిరిజన ప్రజా నాయకుడు కామ్రేడ్ 'సూరీడు' గారు 'గిరిజన ప్రజా పోరాటాలు- లక్ష్యాలు' అనే విషయం మీద ప్రసంగించ నున్నారు. అందరూ వేదిక దగ్గరకు వచ్చి చేరవల్సిందిగా కోరుతున్నాం.'' మైకులో ఎనౌన్స్‌మెంట్ వినిపించింది.

గుంపు చెదిరింది.

కింద పడిన చిరంజీవి మట్టి దులుపుకుని నిస్త్రాణగా పైకి లేచాడు. ముఖం మీంచి కారిన నెత్తుటి మరకల్ని చేత్తో తుడుచుకున్నాడు.

కుంటుకుంటూ రోడ్డుమీదికొచ్చాడు. ఆసుపత్రిలో కూడా అసలు విషయం చెప్పలేదు. ఎవరో రౌడీలు తనని కొట్టి తన దగ్గరున్న వాచీ, వుంగరం లాక్కున్నారని స్టేట్ మెంటిచ్చాడు.

ఆ సాయంత్రం ...

చర్చి మైదానం నుంచి వూరేగింపు బయలుదేరింది. విప్లవ నినాదాలు మిన్ను ముట్టేయి. సరిగ్గా అదే సమయానికి—

ఊరి మధ్య మూడంతస్తుల భవనంలోని ఓ విశాలమైన గదిలో-

రాణిస్తారు సార్!'' కాంప్లిమెంట్ చేశాడు సినిమా హాలు ప్రొప్రయిటరు.

''మొత్తానికి మీ పుణ్యమా అని ఓ వెర్రి బాగులాడు చావు దెబ్బలు తిన్నాడన్న మాట వాళ్ళ చేతుల్లో'' అంటూ పెద్దగా నవ్వేడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

హోటల్ గదిలో ముఖమంతా బేండేజి కట్లతో బెడ్ మీద పడుకుని వున్నాడు చిరంజీవి.

కింద రోడ్డుమీద విప్లవ నినాదా

**కొట్టు కొట్టు అంటుంది ఉద్రేక తరంగం**
**నిజం గ్రహించమంటుంది అనుభవసారం**

''ఛీ..ర్స్!'' విదేశీ విస్కీ బాటిల్ చుట్టూ వున్న నాలుగు గ్లాసులు పైకి లేచాయి.

''అయితే అంత మందిలో మిమ్మల్నెవరూ గుర్తుపట్టలేదన్న మాట?'' అడిగాడు జిల్లా పరిషత్ ఛైర్మన్.

''అప్పుడు నన్ను చూస్తుంటే మీరే గుర్తు పట్టి వుండేవారు కాదు. అచ్చం చిత్తూరు జిల్లా రైతు కూలీ వేషంలో వున్నాను'' అన్నాడు క్రయిం బ్రాంచి సి. ఐ. డి. ఇన్స్పెక్టర్.

''నాటకాల్లో వేషాలేస్తే మీరు బాగా

లతో వూరేగింపు సాగిపోతూంది.

''భూస్వామ్య పెట్టుబడిదారీవిధానం- నశించాలి!

అమర వీరులకు- జోహార్లు!

విప్లవం- వర్ధిల్లాలి!''

అతి ప్రయత్నం మీద బాధతో పెదవులు కదప గలిగేడు చిరంజీవి-

''విప్లవం వర్ధిల్లాలి!''